ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 22.07.2024 ` సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. 2024 – 25 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టబోయే బడ్జెట్ అమృత్ కాలానికి చెందిందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తెలిపారు.

2. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టారు. రేపు పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు.

3. రాష్ట్ర శాసనసభ సమావేశాలు రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రభుత్వం గురువారం ఉభయసభల్లో ప్రవేశపెట్టనుంది.

4. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ సమావేశంలో చర్చకు వచ్చే పలు అంశాలపై రాష్ట్ర అధికారులతో చర్చించారు.

5. తెలంగాణ అంతటా మరో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలియచేసింది.

**PM - PARLIAMENT**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ ఉదయం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్ అమృత కాలానికి చెందిందని వ్యాఖ్యనించారు. 2047 నాటికి వికసిత్ భారత్ ను సాకారం చేసే బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నామన్నారు. సవాళ్లను ఎదుర్కొంటు ముందుకెళ్తున్నామన్నారు.

సభలో మాట్లాడేందుకు వివిధ పార్టీల కు చెందిన సభ్యులకు అవకాశం వస్తుంద ని ప్రధానమంత్రి చెప్పారు.

(ANI)

**NIRMALA SITARAMAN**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024 -25 సంవత్సరానికి గాను ఆర్థిక సర్వేను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. కాగా, రేపు పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు. ఎన్ డి ఏ ప్రభుత్వం మూడో సారి అధికారం చేపట్టిన తర్వాత ఇదే తొలి బడ్జెట్. అంతకు ముందు పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కాగానే నీట్ పేపర్ లీక్ అంశం చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ భారత పరీక్షా వ్యవస్థ ఒక మోసమంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అంతకు ముందు ప్రధానమంత్రి నరేంద్రమోదీ మీడియాతో మాట్లాడుతూ... సమస్యలపై చర్చించడానికి అన్ని పక్షాలకు సభలో అవకాశం ఉంటుందన్నారు.

(desk)

CM Delhi

ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు , పరీక్షలు, కమిషన్ విచారణ తదితర అంశాలపై రాష్ట్ర అధికారులతో సమీక్షించారు. సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ, నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి , అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆయా అంశాలపై ముఖ్యమంత్రి తన అభిప్రాయాలను వారికి తెలియజేశారు. ఈరోజు ఢిల్లీలో జరగనున్న ఎన్‌డీఎస్‌ఏ సమావేశం పై అధికారులు, ఇంజినీర్లు సమావేశంపైన ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

(Desk)

TS ASSEMBLY

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు రేపు ప్రారంభం కానున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రభుత్వం గురువారం ఉభయసభల్లో ప్రవేశపెట్టనుంది. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఈ ఏడాది ఫిబ్రవరిలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను 2 లక్షల 75 వేల కోట్ల రూపాయిలతో ప్రవేశ పెట్టారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ఆరు వాగ్దానాల అమలు పై ఈ సమావేశాల్లో ప్రభుత్వం కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. జాబ్ క్యాలండర్ , పంట ఋణాల మాఫీ , రైతు భరోసా , నిరుద్యోగం వంటి అంశాలతో పాటుగా పలువురు ప్రతిపక్ష సభ్యులు కాంగ్రెసులో చేరటం వంటి అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వం పలు బిల్లులను సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

(MSL)

DASARADHI

నా తెలంగాణ కోటి రత్నాల వీణ అంటూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట జ్వాలలు రగిల్చిన యోధుడు దాశరథి కృష్ణమాచార్యులు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. కవి దాశరథి కృష్ణమాచార్య శత జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన సేవలను స్మరించుకున్నారు. తెలుగు, ఉర్దూ, సంస్కృత, ఇంగ్లీష్ భాషల్లో పండితుడైన దాశరథి తన కలం నుంచి ఓ వైపు విప్లవాగ్ని లను రగుల్చుతూనే , మరోవైపు అనువాద , ప్రణయ కవిత్వాలను, సినీ గీతాలను వెలువరించిన సవ్యసాచి అని పేర్కొన్నారు. దాశరథి పోరాట సాహిత్యానికి స్ఫూర్తిగా నిలిచిందని బీఆర్ఎస్ అధినేత కే.చంద్రశేఖర్ రావు కొనియాడారు. దాశరథి శత జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

(Desk)

**నూతన జాతీయ విద్యా**

నూతన జాతీయ విద్యా విధానం అమల్లోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జగిత్యాల జిల్లాలో "శిక్ష సప్తాహ " పేరుతో జిల్లాలోని 781 పాఠశాలలో విద్యార్థులకు సమగ్ర శిక్షణ ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ రోజు నుండి నుంచి 29వ తేదీ వరకు శిక్షా సప్తాహ పై ఒక్కొక్క రోజు ఒక్కో ప్రత్యేక అంశంపై కార్యక్రమాలు

చేపట్టనున్నామని  జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్ ఆకాశవాణి కి తెలిపారు.

సౌండ్ BYTE

పిటిసి, జగిత్యాల

BHAVISHYAVANI

సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి బోనాల వేడుకలో భాగంగా  మాతంగి స్వర్ణలత  ఈ ఉదయం భవిష్యవాణి వినిపించారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని  , పంటలు బాగా పండుతాయని తెలిపారు. వ్యాధులు రాకుండా ప్రజలను కాపాడతానన్నారు. పిల్లలు  , పెద్దలు, జంతువులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటానని  చెప్పారు. పాడి పంటలు గతంలో లాగా పండించడం లేదని  ,  రసాయనాలు ఎక్కువ వాడుతున్నందున ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని తెలిపారు.  రసాయనాలు తగ్గించుకుంటే వ్యాధులు తగ్గుతాయని స్వర్ణలత భవిష్యవాణి సూచించారు.

(DESK)

JAGITHYALA

జగిత్యాల జిల్లాలో  2024 – 25 ఆర్థిక సంవత్సరానికి గాను రైతు బీమా పథకంలో కొత్తగా రైతులను చేర్చేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని జిల్లా వ్యవసాయ అధికారి బి. వాణి తెలిపారు. ఈ పథకంలో తమ పేర్లు నమోదు చేసుకోవడానికి  19 నుండి  59  సంవత్సరాల వయస్సు కలిగిన రైతులు అర్హులని పేర్కొన్నారు.  ఆగస్టు  5వ తేదీలోగా అర్హులైన రైతులు తమ గ్రామంలోని ఏఈఓ లను సంప్రదించాలని  సూచించారు.

(PTC)

RAINS

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా గత మూడు రోజులుగా  ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు తెలంగాణలో వాగులు , వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. ఆయా జిల్లాలో వరద ఉద్ధృతికి రోడ్లు కొట్టుకుపోయాయి. ప్రాజెక్టులు నిండుకుండ  లను

తలపిస్తున్నాయి. నేడు అదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. తాజాగా ఈ జిల్లాలకు ఐఎండీ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. మరో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని తెలియచేసింది.

(Desk)

WARANGAL - RAINS

వచ్చే మూడు రోజుల పాటు వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అధికారులను అప్రమత్తం చేశారు . రాష్ట్ర అటవీ , పర్యావరణ , దేవదాయ శాఖల మంత్రి కొండా సురేఖ ఈరోజు వరంగల్ , హనుమకొండ జిల్లా కలెక్టర్లు, సిటీ పోలీస్ కమిషనర్ , ఇతర అధికారులతో జూమ్ ద్వారా సమావేశం నిర్వహించి భారీవర్షాల కారణంగా తలెత్తే ఇబ్బందులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. చెరువులు, కుంటలలోని నీటి మట్టాలను గమనిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.

(PTC)

BHADRADRI

భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువ నుంచి భారీగా వరద నీరు వస్తుండడంతో ప్రమాద హెచ్చరికను దాటి ఉరుకులు పెడుతున్నది. ప్రస్తుతం భద్రాచలం వద్ద గోదావరి నీటమట్టం 47.5 అడుగులకు చేరుకుంది. కాగా, భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు.

(డెస్క్)

SIRICILLA - RAINS

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో సాధారణ జనజీవనం స్తంభించి పోయింది. జిల్లాలోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లో లెవెల్ కల్వర్టుల పైనుంచి వరద నీరు ప్రవహిస్తుంది. పలు గ్రామాలలో ఉన్న కల్వర్టుల వద్ద ప్రజల రక్షణ కోసం

పోలీసులు కాపలా కాస్తున్నారు. జిల్లాలో అత్యధికంగా రుద్రంగిలో 71 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

(PTC)

BHUPALAPALLY

కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. పుష్కర ఘాట్ల పైనుంచి గోదావరి ప్రవహిస్తుంది. ఇప్పటికే 12 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తున్న గోదావరి మరొక మీటర్ పెరిగితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. పై నుండి వరద ప్రవాహరం పెరగడంతో అన్నారం సరస్వతి బ్యారేజి , మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ వద్ద గోదావరి ఉధృతి బాగా పెరిగింది. దీంతో లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలిస్తున్నారు.

(PTC, హన్మకొండ)

MANCHIRYALA

విస్తారంగా కురుస్తున్న వర్షాలకు మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు జలకళ ను సంతరించుకుంది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటం తో ప్రస్తుతం 10.0197 టీఎంసీలకు చేరుకుంది.

(PTC, మంచిర్యాల)